క్లుప్తంగా

సీహెచ్‌సీని తనిఖీ చేసిన కేంద్ర బృందం



మాట్లాడుతున్న కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం

వెంకటగిరి: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ బృందం మంగళవారం తనిఖీ చేసింది. ఆస్పత్రి అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగానికి సంబంధించి రికార్డులను ఆ బృందం సభ్యులు పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలు, మందుల పంపిణీ తదితర వివరాలను వైద్యాధికారులు డాక్టర్ ఆనందమూర్తి, వెంకటలక్ష్మి, జిలానీ, సుమతి, తులసి, సాయి సతీష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ సాజిత, డాక్టర్ సరిత, స్టాటిస్టికల్ అధికారి నాగేంద్రకుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండుగ



అన్నదానం చేస్తున్న దాతలు, నాయకులు

నాయుడుపేటటౌన్: మొహరం పండుగను పురస్కరించుకుని మంగళవారం పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గరిడీవీధిలో ఉన్న హజరత్ మౌలాలి తాలీమ్ ఖానాలో ప్రతిష్టించిన పీర్ల వద్ద ముస్లింలతో పాటు హిందువులు ఫాతేహాలు జరుపుకున్నారు. పలువురు పీర్లను ప్రతిష్టించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం పీర్ల చావిడి వద్ద పట్టణానికి పఠాన్ రియాజ్ ఖాన్, రవి దాతృత్వంతో అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జీ భరత్, జీ రమణయ్య ప్రార్థనలు చేశారు.

దక్కని పరిహారం



నిర్వాసితులతో మాట్లాడుతున్న జేసీ బాలాజీ

పెళ్లకూరు: 'జాతీయ రహదారి విస్తరణలో మా భూములు కోల్పోయాం. అందుకు సంబంధించి నాలుగేళ్లుగా పరిహారం చెల్లించలేదు. ఇదేమి న్యాయం.' అని చిల్లకూరు, తాళ్వాయిపాడు, చావలి, అక్కగారిపేట, పెన్నేపల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసితులు వాపోయారు. జాతీయ రహదారి విస్తరణతో భూములు కోల్పోయిన నిర్వాసితులతో మంగళవారం జేసీ డీకే బాలాజీ పెళ్లకూరులో స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌కు సత్కారం



గురవయ్యను సత్కరిస్తున్న అధ్యాపకులు

నాయుడుపేట: స్థానిక పెసల గుర్రప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన కల్లూరు గురవయ్యను మంగళవారం అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు రవికుమార్, ఈశ్వరయ్య, సురేష్, అనిత, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

వేగవంతం చేయండి

నాయుడుపేట: మండలంలోని సాదాబైనామా రికార్డులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఆర్డీవో చంద్రముని, ఎమ్మార్వో రాజేంద్ర పాల్గొన్నారు.

రీసర్వేపై జేసీ సమీక్ష

తడ: మండలంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వేపై తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ మంగళవారం సమీక్షించారు. తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమైన ఆయన ఇప్పటి వరకు చేసిన సర్వే వివరాలు, వాటిలో తలెత్తిన సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్, సాదా బైనామా విషయాల్లో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆర్డీఓ చంద్రముని, తహసీల్దార్ జయజయరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ఓజిలి: స్థానిక జెడ్పీ హైస్కూలులో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులకు సైన్స్ బోధనపై మంగళవారం ఎంఈఓ శైలజ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. నాడు–నేడు పనులను త్వరగతిన పూర్తి చేయాలని తెలిపారు.

బంద్ ప్రశాంతం

వెంకటగిరిరూరల్: ప్రైవేటు పాఠశాలల్లో విద్యా సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం చేపట్టిన బంద్ వెంకటగిరిలో ప్రశాంతంగా జరిగింది. ఆర్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో వెంకటగిరి మండలంలో బంద్ నిర్వహించారు. పలు పాఠశాలల్లోని విద్యార్థులను ఇళ్లకు పంపివేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సాయికుమార్, నాయకులు మదన్, ఆలీ, కరిముల్లా, హరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక



తడ: లబ్ధిదారుకు ధ్రువ పత్రం అందజేస్తున్న నెల్లూరు జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

గూడూరురూరల్: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం చక్కటి వేదిక అని వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. గూడూరు రెండో పట్టణంలోని నరసింగరావుపేటలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కే కల్పలత, కే మీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నాగులు పాల్గొన్నారు. అలాగే తూర్పువీధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం సతీష్‌రెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాల పంపిణీనే లక్ష్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. కొమ్మనేటూరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జితేంద్ర, ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బయ్య, సర్పంచ్‌లు పీ వెంకటమ్మ, బీ వెంకటేశ్వర్లు, నాయకులు పీ గోపాల్, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యం

తడ: ప్రభుత్వ సేవలు ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని నెల్లూరు జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. తడ, వేనాడు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. అరుణమ్మ మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి వారి అభ్యున్నతికి చర్యలు చేపట్టారన్నారు. సర్పంచ్ కే ఆర్ముగం, ఎంపీడీఓ ఆమోసుబాబు, తహసీల్దార్ జయజయరావు, ఎంపీపీ రఘురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి, ఎంపీటీసీ సభ్యులు తేజోమని, వైస్ ఎంపీపీలు రమేష్, వెంకటేష్, నాయకులు కోదండం, పరమశివంరెడ్డి, మునుస్వామిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

వెంకటగిరిరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు, అవసరమైన సర్టిఫికెట్ల పంపిణీతోపాటు ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం అని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పారవోలులో మంగళవారం జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు పుల్లూరు శ్రీదేవి, సర్పంచ్ నెల్లూరు అమ్ములు, ఏఓ సుజాత, ఏపీఎం జమున తదితరులు పాల్గొన్నారు.



గూడూరురూరల్: లబ్ధిదారుకు ధ్రువపత్రం ఇస్తున్న సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి



వెంకటగిరిరూరల్: సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీడీఓ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు

జగనన్న సురక్షతో ఎంతో వెసులుబాటు

చిల్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ఎంతో మంది పేదలకు వెసులుబాటు కలుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని చేడిమాల, వల్లిపేడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ నిర్మలాదేవి, వైస్ ఎంపీపీ చెంగయ్య, జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, ఎంపీటీసీ సభ్యుడు జానకిరామ్, ఈఓపీఆర్డీ మాణిక్యం, పార్టీ మండల కన్వీనర్ ఏ పరంధామరెడ్డి, నేతలు ఆర్ పిచ్చయ్య నాయుడు, వీ మనోజ్‌రెడ్డి, హరి పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సేవలు

పెళ్లకూరు: సచివాలయ వ్యవస్థతో క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ ఇంటి ముంగిటకే వెళ్లి సేవలు అందిస్తున్నారని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పుల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, సర్పంచ్‌లు రాంబాబు, శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, కార్యదర్శి మధుమోహన్, నాయకులు చెంగయ్య, బాలు, మస్తానయ్య, మురళి పాల్గొన్నారు.

ఉచితం 11 రకాల సేవలు

ఓజిలి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని కురుగొండలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు యూ హరనాథ్‌రెడ్డి, జీ వేణురెడ్డి, సచివాలయ కన్వీనర్ ఏ కోటిరెడ్డి, ఎం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన..

దక్కిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే పాలన అందిస్తున్నారని జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జీ రాజశేఖర్ తెలిపారు. మండలంలోని శ్రీపురంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు ఎస్ పెంచలరత్నమ్మ, బీ విజయమ్మ, బీ భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

పేదలకు వరం

సైదాపురం: జగనన్న సురక్ష పేదలకు వరం అని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. గిద్దలూరులో జరిగిన కార్యక్రమంలో నేతలు రాఘవరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రోజా, ఎంపీటీసీ సభ్యురాలు వసంతమ్మ పాల్గొన్నారు.

అందరూ సద్వినియోగం చేసుకోవాలి

నాయుడుపేట: జగనన్న సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనలక్ష్మి అన్నారు. భీమవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఈఓపీఆర్డీ వెంకట్రావ్, వైస్ ఎంపీపీ నెలవల మమత, కే సురేఖరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించండి



పాళెంపాడులో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల అమలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమాన్ని చూసి రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. మంగళవారం వేణుంబాకంరాజుపాళెం, సిద్ధాపురం, పాళెంపాడు, దొరవారిసత్రం, కుప్పారెడ్డిపాళెం, వడ్డిపాళెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి, బుక్‌లెట్‌లను అందజేశారు. పేదల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి జగనన్న ఒక్కరేనని, అందుకే ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచన్‌గా పింఛన్ పంపిణీ, క్రమం తప్పకుండా ప్రతి పథకం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల హామీల అమలు ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెంగాళమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ డీ బాలచంద్రారెడ్డి, మునస్వామినాయుడు, సురేష్ రెడ్డి, శివారెడ్డి, మణెయ్య, సుభాన్, మౌళ, రామచంద్రయ్యనాయుడు పాల్గొన్నారు.

విధిగా హాజరు కావాలి

వాకాడు: ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీపీ కొడవలూరు అనుసూయమ్మ కోరారు. మంగళవారం వాకాడు వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు మండల మీట్‌కు హాజరైతే ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలుస్తాయన్నారు. అలా కాకుండా మొక్కుబడిగా తమ కింది సిబ్బందిని పంపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీఓ గోపీనాథ్, ఏఎంసీ చైర్‌పర్సన్ వీ నాగభూషణమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్ రామకృష్ణ, వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కే దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి

గూడూరురూరల్: రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీలకు సంబంధించి రిజర్వేషన్లలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు కోరారు. గూడూరు నియోజకవర్గ అధ్యక్షుడు యాలపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి పోలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాదిగ, కే శ్రీనివాసులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఓజిలి: జగనన్న భూరక్ష–భూహక్కు రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శివరామసుబ్బయ్య అన్నారు. మండలంలోని ముమ్మాయపాళెంలో రీసర్వేకు సంబంధించి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో మేము సైతం..



కోవిడ్ సందర్భంగా తమ్మినపట్నంలో బ్లీచింగ్ చల్లుతున్న వలంటీర్లు (ఫైల్)

చిల్లకూరు: ఎదుటి వారితో మాట్లాడడానికే భయపడుతున్న రోజులవి. మాస్కు లేకుండా బయట తిరిగితే కరోనా మహమ్మారి కాటేస్తుందన్న ఆందోళనలో ప్రజలు ఉన్న సమయంలో ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. పది మంది ఆరోగ్యమే తమకు భాగ్యంగా భావించారు తమ్మినపట్నం వలంటీర్లు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు అరికట్టవచ్చన్న భావనతో పారిశుద్ధ్య నిర్వహణలోనూ మేము సైతం అని తమ పరిధిలోని వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టడమే కాకుండా క్రిములు నశించడానికి బ్లీచింగ్ చల్లారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల నుంచి వైద్యసేవలు అందించే వరకు ప్రతి ఒక్కరికీ అండగా నిలిచారు వలంటీర్లు భాస్కర్, సునీత. వీరికి మరో ముగ్గురు తోడుగా సహాయ సహకారాలు అందించారు. వారి సేవలను ఆ గ్రామస్తులు నేటికీ కొనియాడుతున్నారు.

పారిశుద్ధ్య పనులు కూడా చేశారు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన వలంటీర్లు పింఛన్ ఇవ్వడం వరకే పరిమితం అనుకున్నాం. అయితే గ్రామస్తులే వలంటీర్లుగా ఉండడంతో ఒకరికి ఒకరితో అనుబంధం బాగా పెరిగింది. దీంతోనే కరోనా సమయంలో వారు గ్రామస్తులకు అండగా నిలిచారు. పారిశుద్ధ్య నిర్వహణ పనులు సైతం చేసి, మమ్మల్ని కరోనా బారిన పడకుండా కాపాడారు. వలంటీర్లు మా కుటుంబ సభ్యుల్లాగానే ఉంటూ సేవలందిస్తున్నారు. –ఇంగిలాల కోటయ్య, తమ్మినపట్నం

జోరువానలో గడప గడపకూ..



వెంకటగిరి: లబ్ధిదారుతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నప్పటికీ లెక్క చేయకుండా వెంకటగిరిలోని 11వ వార్డు రాణిపేటలో వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి, వివరించి, బుక్‌లెట్‌లు అందజేశారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆ వార్డు కౌన్సిలర్ టి సుకన్య, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సీ హరికృష్ణ, కౌన్సిలర్‌లు వహీదా, ఎంఏ నారాయణ, ప్రభావతి, కె కళ్యాణి, ఏ శంకరయ్య, ఎం జానకిరామయ్య, ఏ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

రాపూరు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు మండలంలోని కుమ్మరిగుంట, చెల్లటూరు, కంబాలపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జోరువానను సైతం లెక్క చేయకుండా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పీ దయాకర్‌రెడ్డి, పెంచలకోన దేవస్థానం చైర్మన్ సీ తిరుపాల్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రసన్న, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డీ నారాయణరెడ్డి, నేతలు రమణా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివరావమ్మ, సర్పంచ్ బండెమ్మ పాల్గొన్నారు.



రాపూరు: కంబాలపల్లి సచివాలయం పరిధిలో..

ఆప్యాయంగా పలకరిస్తూ....

వెంకటగిరి: స్థానిక ఈశ్వరయ్య టీ స్టాల్‌లో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్థానికులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు తెలుసుకుని, వారితో కలిసి టీ తాగారు. అనంతరం మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి విగ్రహం వద్ద చేపట్టాల్సిన అభివృద్ధిపై స్థానిక నాయకులతో చర్చించారు.

సులభరీతిలో బోధించాలి

చిల్లకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సులభతరీతిలో విద్యాబోధన చేయాలని డీవైఈఓ శివప్రకాష్‌రెడ్డి సూచించారు. మండలంలోని చింతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చింతవరం కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో నూతన ఒరవడిని తీసుకు వస్తున్న క్రమంలో ప్రతి విద్యార్థికీ సెమిస్టర్–2 పుస్తకాలను అందించామన్నారు. మండలంలోని కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, రోజూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సనత్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



చింతవరం జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీవైఈఓ శివప్రకాష్‌రెడ్డి

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాయుడుపేటటౌన్: మండలంలోని విన్నమాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏ మోహన్(45) తిరుపతి వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని విన్నమాలకు చెందిన మోహన్ అతని కుమారుడు ప్రవీణ్ కుమార్‌ను నాయుడుపేటలోని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు భార్య రేఖతో కలసి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మోహన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం రాత్రి మృతి చెందినట్లు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందింది. ఎస్‌ఐ వేణు మంగళవారం తిరుపతికి వెళ్లి మోహన్ మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం జరిపించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గురుకులంపై ప్రత్యేక శ్రద్ధ



విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న ఆర్డీఓ

చిల్లకూరు: స్థానిక అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయిస్తున్నామని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ వెల్లడించారు. చిల్లకూరులోని గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సమస్యలు ఉండడంతో మౌలిక వసతులు కల్పించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ క్రమంలోనే మొదటగా పాఠశాల ఆవరణలో ఉన్న ముళ్ల పొదలను తొలగించడంతో పాటుగా తాగునీటికి అవసరమైన బోరును మరమ్మతు చేయించి, రూ.40 వేలతో కొత్త మోటారును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అన్నం చిమిడి ఉండడాన్ని గుర్తించి ఇలాంటి అన్నం విద్యార్థులకు పెట్ట వద్దని వంట నిర్వాహకులను హెచ్చరించారు. అలాగే విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపల్ మీరా సాహెబ్, పీడీ శ్రీరేష్, ఆర్‌ఐ రమ్యస్వాతి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత జగనన్నదే



మాట్లాడుతున్న సంస్థ డైరెక్టర్ రాజారెడ్డి

గూడూరురూరల్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ డైరెక్టర్ రాజారెడ్డి అన్నారు. గూడూరులోని ఆర్టీసీ డిపోను మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం గ్యారేజీలో ఆర్టీసీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి రూ.12 వేల కోట్ల నిధులు ఇచ్చారని తెలిపారు. సుమారు 2 వేల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ వివాదంపై విచారణ



మాట్లాడుతున్న జిల్లా దేవదాయశాఖ అధికారి రామకృష్ణారెడ్డి

వెంకటగిరి: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ కమిటీ రెండు గ్రూపులుగా విడిపోయి, పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో జిల్లా దేవదాయశాఖాధికారి రామకృష్ణారెడ్డి మంగళవారం విచారణ జరిపారు. ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ఏకాభిప్రాయంతో ఆలయ నిర్వహణ చేపట్టాలని, లేని పక్షంలో దేవదాయశాఖ ఆధీనంలో ఈఓను నియమించి, ఆలయ నిర్వహణ పర్యవేక్షిస్తామన్నారు. దేవాదాయశాఖ అనుమతి లేనిదే ఆలయంలో హుండీ ఏర్పాటు చేయకూడదని, అనుమతి పొందిన రసీదుతో తప్ప, దాతల వివరాలు సేకరించకూడదన్నారు. ఇరువర్గాల వాదనలు, ఆరోపణలు నమోదు చేసుకున్నామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వినోద్, ఈఓ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతి జగనన్నతోనే సాధ్యం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

నాయుడుపేటటౌన్: ముస్లిం, మైనారిటీల అభ్యున్నతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ అన్నారు. నాయుడుపేట పట్టణంలోని అమీర్‌షావలీ మసీదు వద్ద మంగళవారం సాయంత్రం వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ షరీఫ్, ముస్లిం మత పెద్దలతో కలసి హర్ దిల్‌మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జామీయ మసీదు ముతవల్లి హాజీ షేక్ రహంతుల్లా సాహెబ్, మౌలాన షేక్ అబ్బుబక్కర్, హాజీ మస్తాన్ సాహెబ్, సుభాన్ ఉన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

గూడూరురూరల్: రెండో పట్టణ పరిధిలోని మాళవ్యానగర్‌లో పేకాట స్థావరంపై మంగళవారం దాడులు చేసి ఏడుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఈబీ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. సీఐ కథనం మేరకు.. మాళవ్యానగర్‌లోని ఓ ఇంట్లో పేకాట జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎస్‌ఈబీ పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఆ సమయంలో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.22,750 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఈబీ ఎస్‌ఐ శేషమ్మ, హెడ్‌కానిస్టేబుల్ కిరణ్‌సింగ్, సిబ్బంది రమేష్, బాషా, ఆనంద్, రాంప్రసాద్, పాల్గొన్నారు.